ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 11.06.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్రంలో నూతన ఎన్డీఏ ప్రభుత్వ మంత్రి మండలి సభ్యులకు శాఖలు కేటాయించారు. రాజ్ నథ్ సింగ్ రక్షణ మంత్రిగా, అమిత్ షా హోం మంత్రిగా, నిర్మలా సీతారామన్ ఆర్థిక మంత్రిగా, నితిన్ గడ్కరీ రోడ్డు, రవాణ శాఖ మంత్రులుగా కొనసాగుతున్నారు.

2. ఒడిస్సాలో బిజెపి తొలి ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ లో నూతన ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్దమవుతోంది. ఈరోజు జరిగే బిజెపి, టిడిపి పార్టీల శాసనసభ పక్ష సమావేశంలో ఆయా రాష్ట్రాల సభ్యులు తమ నాయకుడిని ఎన్నుకుంటారు.

3. మలావి ఉపాధ్యక్షుడు సౌలోస్ చిలిమా , మరో తొమ్మిది మంది ప్రయాణిస్తున్న విమానం కనిపించకుండా పోయింది.

4. ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ క్రికెట్‌లో గత రాత్రి అమెరికాలో జరిగిన మ్యాచ్ లో దక్షిణాఫ్రికా 4 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌ను ఓడించింది.

## REV CABINET PORTFOLIO

కొత్తగా ఏర్పాటైన కేంద్ర మంత్రి మండలి లో సభ్యులకు పోర్ట్‌ఫోలియోలు కేటాయించారు. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రక్షణ మంత్రిగా , అమిత్ షాను హోం సహకార మంత్రిగా కొనసాగుతున్నారు. నిర్మలా సీతారామన్ ఆర్థిక మంత్రిగా , డాక్టర్ ఎస్ జైశంకర్ విదేశాంగ మంత్రిగా తిరిగి పదవిని కొనసాగిస్తారు . రోడ్డు రవాణా , రహదారుల మంత్రిత్వ శాఖ మంత్రిగా నితిన్ గడ్కరీ కొనసాగుతున్నారు. పీయూష్ గోయల్ వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖను,

ధర్మేంద్ర ప్రధాన్ విద్యా శాఖ మంత్రిగా, బాధ్యతలు నిర్వహిస్తారు. బిజెపి అధ్యక్షుడు జెపి ప్రకాష్ నడ్డా కొత్త ఆరోగ్య , రసాయన , ఎరువుల మంత్రిగా నియమితులు కాగా , మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కొత్త వ్యవసాయ , గ్రామీణాభివృద్ధి మంత్రిగా నియమితులయ్యారు. అశ్విని వైష్ణవ్ రైల్వే మంత్రిత్వ శాఖ తో పాటు సమాచార, ప్రసార శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు.

హర్యానా మాజీ ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు గృహనిర్మాణం , పట్టణ వ్యవహారాలు, విద్యుత్ శాఖల బాధ్యతలు అప్పగించారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా కిరణ్ రిజిజు , మహిళా, శిశు అభివృద్ధి శాఖను అన్నపూర్ణాదేవికి అప్పగించారు. బొగ్గు మంత్రిత్వ శాఖను జి కిషన్ రెడ్డి కి, పౌర విమానయాన శాఖను టిడిపి నాయకుడు రామ్మోహన్ నాయుడుకు అప్పగించారు. బండి సంజయ్ కుమార్ హోం శాఖ సహాయ మంత్రి గా నియమితులయ్యారు. తమిళనాడు బిజెపి నేత డాక్టర్ ఎల్ మురుగన్ సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రిగా కొనసాగుతారు.

LJP నాయకుడు చిరాగ్ పాశ్వాన్ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిగా , జ్యోతిరాదిత్య సింధియా కొత్త కమ్యూనికేషన్స్, ఈశాన్య ప్రాంత శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తారు. జేడీ(ఎస్) నేత హెచ్‌డీ కుమారస్వామికి భారీ పరిశ్రమలు , ఉక్కు శాఖల బాధ్యతలు అప్పగించారు. బీహార్ మాజీ ముఖ్యమంత్రి జితేన్ రామ్ మాంఝీ కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రిగా, సర్బానంద సోనోవాల్ పోర్ట్, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖను , JD(U) రాజీవ్ రంజన్ సింగ్ పంచాయతీరాజ్ పోర్ట్ ఫోలియోను అప్పగించారు. ప్రహ్లాద్ జోషి కొత్త వినియోగదారుల వ్యవహారాలను నిర్వహిస్తారు. గిరిరాజ్ సింగ్‌కు జౌళి శాఖ మంత్రిగా , భూపేంద్ర యాదవ్‌కు పర్యావరణ మంత్రిత్వ శాఖ బాధ్యతలు అప్పగించారు. హర్దీప్ సింగ్ పూరీ పెట్రోలియం మంత్రిగా, మన్సుఖ్ మాండవియా కార్మిక , క్రీడల మంత్రిగా పని చేస్తారు. అర్జున్ రామ్ మేఘవాల్‌కు స్వతంత్ర హోదాలో న్యాయ మంత్రిత్వ శాఖ బాధ్యతలు అప్పగించారు. కాగా, ఇతర మంత్రులకు కూడా శాఖలు కేటాయించారు.

NSD

## MODI – PMO

ప్రధానమంత్రి కార్యాలయం ప్రజలకు సేవ చేసే కేంద్రంగా రూపొందడానికి తాను నిరంతరం కృషి చేస్తానని ప్రధా నమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మూడవసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నిన్న PMO అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తూ... గత 10 సంవత్సరాల్లో దేశంలో సాధించిన వృద్ధి కంటే ఇప్పుడు ఇంకా ఎక్కువ సాధించాల్సిన అవసరం ఉందని అన్నారు. PMO అధికారులు, సిబ్బంది దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లాలని ప్రధానమంత్రి ఆకాంక్షించారు.

## NSD
## ODISHA BJP MEETING

ఒడిశాలో తొలి సారి బీజేపీ ప్రభుత్వం ప్రమాణ స్వీకారానికి సన్నాహాలు జరుగుతున్నాయి. తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఒడిశా అసెంబ్లీలో తమ నాయకుడి ఎన్నికను పర్యవేక్షించేందుకు కేంద్ర పరిశీలకులుగా కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, భూపేందర్ యాదవ్‌లను బీజేపీ నియమించింది. వీరి అధ్వర్యంలో భువనేశ్వర్‌లో ఈరోజు ఉదయం బీజేపీ శాసనసభా పక్ష సమావేశం జరుగుతుంది. 147 స్థానాలున్న రాష్ట్ర అసెంబ్లీకి ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేపీ 78 సీట్లు గెలుచుకుని సంపూర్ణ మెజారిటీ సాధించి ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధమైంది.

NSD

## AP:

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రేపు ప్రమాణస్వీకారం చేస్తారు. ఈరోజు టిపిడి శాసనసభ పక్ష సమావేశంలో ఆయనను సభ్యులు తమ నాయకుడిగా ఎన్నుకుంటారు. రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పాటు కానుంది. రేపు చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసే గన్నవరం

సమీపంలోని కేశరపల్లి వద్ద ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చంద్రబాబు చేత ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయిస్తారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు హాజరుకానున్నారు.

**SWORN**

సిక్కిం క్రాంతికారి మోర్చా అధినేత ప్రేమ్ సింగ్ తమాంగ్ నిన్న రాష్ట్ర రాజధాని గ్యాంగ్‌టక్‌లో సిక్కిం ముఖ్యమంత్రిగా రెండవసారి ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య - తమాంగ్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. 11 మంది కేబినెట్ మంత్రులు కూడా ఆయనతో పాటు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా తమాంగ్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. సిక్కిం పురోగతి కోసం ఆయనతో కలిసి పనిచేయడానికి తాను ఎదురుచూస్తున్నానని నరేంద్రమోదీ ఒక సందేశంలో పేర్కొన్నారు.

**NSD**

**BRICS-NEW MEMBERS**

బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా కూటమి బ్రిక్స్‌లో ఈజిప్ట్, ఇరాన్, యుఎఇ, సౌదీ అరేబియా, ఇథియోపియా సభ్యులుగా చేరడాన్ని భారతదేశం స్వాగతించింది . రష్యా ఆతిథ్యమిచ్చిన ఈ గ్రూప్ కీలక సమావేశానికి ఆయా దేశాల ప్రతినిధులు మొదటిసారిగా హాజరయ్యారు. బ్రిక్స్ విస్తరణ తర్వాత నిన్న నిజ్నీ నొవ్‌గోరోడ్‌లో జరిగిన 2023 బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశం 2023లో ఈజిప్ట్ , ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా , యుఎఇ పూర్తి స్థాయి బ్రిక్స్ సభ్యులుగా పాల్గొన్నారు. ఈ కూటమిలో ఆయా దేశాలు చేరిన తర్వాత జరిగిన మొదటి మంత్రివర్గ సమావేశం ఇదే. బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశంలో భారత ప్రతినిధి బృందానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి దమ్ము రవి నాయకత్వం వహించారు. సాధారణంగా విదేశాంగ మంత్రి ఇటువంటి సమావేశాలకు హాజరు

కావలి ఉంటుంది. కాగా, ఆదివారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారోత్సవం ముగిసిన తర్వాత డాక్టర్ ఎస్ జైశంకర్ విదేశాంగ మంత్రిగా నిన్ననే తిరిగి నియమితులైనందున, ఈ సమావేశానికి హాజరయ్యేందుకు ఆయన రష్యాకు రాలేకపోయారు.

NSD

## MALAWI- VP- PLANE MISSING

మలావి ఉపాధ్యక్షుడు సౌలోస్ చిలిమా , మరో తొమ్మిది మంది ప్రయాణిస్తున్న విమానం కనిపించకుండా పోయింది. నిన్న రాజధాని లిలాంగ్వే నుండి బయలుదేరిన తర్వాత మలావి రక్షణ దళ విమానానికి రాడార్ తో సంబంధాలు తెగిపోయాయని మలావి అధ్యక్షుడు లాజరస్ చక్వేరా కార్యాలయం ఒక ప్రకటన లో తెలిపింది. ఈ విమానంలో 51 ఏళ్ల సౌలోస్ చిలిమా , అతని భార్య, మరో ఎనిమిది మంది ఉన్నారు. ఇది రాజధాని లిలాంగ్వే నుండి బయలుదే రిన 45 నిమిషాల తర్వాత Mzuzu అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగవలసి ఉంది. ఈ విమానాన్ని కనుగొనేందుకు గాలింపు చర్యలు ప్రారంభించారు.

NSD

## T20 WORLD CUP

ఐసీసీ పురుషుల టీ 20 ప్రపంచకప్ క్రికెట్‌లో గత రాత్రి అమెరికాలోని న్యూయార్క్ , నసావు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో దక్షిణాఫ్రికా నాలుగు పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌ను ఓడించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. 114 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 109 పరుగులు మాత్రమే చేయగలిగింది. కాగా, ఈరోజు న్యూయార్క్ లోని నాసావు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో కెనడాతో , పాకిస్థాన్ ఆడుతుంది.

NSD

## RSS PROGRAM

ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి అధికార , ప్రతిపక్ష పార్టీలు రెండూ సమానమేనని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అధ్యక్షుడు డాక్టర్ మోహన్ భగవత్ అన్నారు. నిన్న నాగ్‌పూర్‌లోని రేసింభాగ్‌లో జరిగిన సాంగ్ శిక్షా వర్గ్ , కార్యకర్త వికాస్ కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో డాక్టర్ భగవత్ ప్రసంగి స్తూ.... రాజకీయాలు ఏకాభిప్రాయంతో నడవాల ని, దేశంలో భిన్నత్వం లోని ఏకత్వానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, మనం పరస్పర మత భావాలను గౌరవించుకోవాలని నొక్కిచెప్పారు. మే నెలలో ప్రారంభమైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వాలంటీర్లకు నెల రోజుల పాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా 900 మంది వాలంటీర్లు పాల్గొన్నారు.

NSD

**TG CM:**

తెలంగాణాలోని రైతులకు ఆగస్టు 15వ తేదీలోగా 2 లక్షల రూపాయల వరకు పంట రుణాల మాఫీ చేసి తీరాల్సిందేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పంట రుణమాఫీ , ఇతర అంశాలపై వ్యవసాయ , సహకార శాఖల అధికారులతో ముఖ్యమంత్రి నిన్న ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

**DESK**

**10.06.2024**

**REV CABINET PORTFOLIO (with Voice Cast)**

**Union Minister Rajnath Singh has been retained as Defence Minister and Mr Amit Shah as Home Minister and Minister of Cooperation while Nirmala Sitharaman will continue to be the Finance Minister and Dr S Jaishankar as External Affairs Minister. The portfolios have been allocated to newly formed Union Council of Ministers. Nitin Gadkari has also retained the Ministry of Road Transport and Highways. Piyush Goyal has retained the Ministry of Commerce and Industry, Dharmendra Pradhan has been again given the responsibility of Education Minister. BJP President J P Prakash Nadda will be the new Health and Chemical and Fertilizers Minister while former Madhya Pradesh Chief Minister**

**Shivraj Singh Chouhan is the new Agriculture and Rural Development Minister. Ashwini Vaishnaw will be the new Minister of Information and Broadcasting. He will also continue to hold the charge of Rail Ministry. Our correspondent has filed this report**

**(VOICE CAST)**

Former Haryana Chief Minister Manohar Lal Khattar has been given the charge of Ministries of Housing and Urban Affairs, and Power. Kiren Rijiju will be the new Minister of Parliamentary Affairs and Annpurna Devi has been handed the portfolio of Women and Child Development. LJP leader Chirag Paswan will be the Minister of Food Processing Industries whereas Jyotiraditya Scindia is the new Communications and DoNER Minister. JD(S) leader HD Kumaraswamy has been given the reponsibility of Heavy Industries Ministry and Steel Ministry. Former Bihar Chief Minister Jiten Ram Manjhi will hold the charge of MSME Minister, Sarbananda Sonowal will look after the Port, Shipping and Waterways Ministry and JD(U) Rajiv Ranjan Singh will handle the Panchayati Raj portfolio and Pralhad Joshi will be the new Consumer Affairs Minister. Giriraj Singh has been given the charge of Textiles Minister. Bhupendra Yadav has been given the charge of Environment Ministry and Hardeep Singh Puri will work as Petroleum Minister and Mansukh Mandaviya as Labour and Sports Minister. Arjun Ram Meghwal has been given the charge of Law Ministry with Independent charge. G Kishen Reddy will look after the Coal Ministry and Civil Aviation portfolio has been handed to TDP leader Rmmohan Naidu. Dr L Murugan will continue to be the Minister of State for Information and Broadcasting. With Diwaker, Suparna Saikia, Akashvani News, Delhi.

**<><> DURGESH/ SUPARNA/2025 HRS**

**11.06.2024**

**RSS PROGRAM**

Rashtriy Swayamsevak Sangh (RSS) Sarsanghchalak Dr. Mohan Bhagwat has said that both ruling and opposition parties are equally important for the healthy democracy. The politics should run with consensus. Dr. Bhagwat was addressing the concluding ceremony of Sang Shiksha Varg and Karykarta Vikas program at Resimbhag in Nagpur yesterday. Emphasizing on the importance of diversity in the country, he said unity in diversity is our identity and we should a respect mutual religious sentiments. The month long training program for the volunteers of Rashtriya Swayamsevak Sangh which started in the month of May

concluded yesterday with participation of over 900 volunteers from across the country.

<><>**CB/Dhananjay Wankhede/Nagpur/mail/0343**
**11.06.2024**

**T20 WORLD CUP**

In the ICC Men's T20 World Cup Cricket, South Africa defeated Bangladesh by four runs at the Nassau County International Cricket Stadium in New York, US last night. Opting to bat first, South Africa scored 113 for 6 in the stipulated 20 overs. Heinrich Klaasen, with 46 runs from 44 balls was the top scorer for the Proteas. For Bangladesh, Tanzim Hasan Sakib bagged three wickets. While chasing the target of 114, Bangladesh could score only 109 for seven in 20 overs. They needed 11 runs in the last over. However, Keshav Maharaj restricted Bangladesh to fall just 4 runs short of their target. Maharaj scalped three wickets, while Anrich Nortje and Kagiso Rabada took two wickets each.

Today, Pakistan will take on Canada at the Nassau County International Cricket Stadium in New York. Pakistan is still striving for a victory in the tournament, having suffered defeats against the arch rival India and the newcomers, the USA, in their preceding matches. While, Canada defeated Ireland by 12 runs in their last match.

**CB/VARIOUS SOURCES/0351**
**11.06.2024**

**MALAWI- VP- PLANE MISSING**

In Malawi, an aircraft carrying its Vice-President Saulos Chilima and nine others has gone missing. According to a statement from the Malawian President Lazarus Chakwera's office, the Malawi Defence Force aircraft went off the radar after it left the capital, Lilongwe, yesterday. The craft was carrying the 51-year-old vice president, his wife and eight other individuals. It left the capital, Lilongwe, but failed to make its scheduled landing at Mzuzu International Airport, 45 minutes later. Search and rescue operation is underway.

**CB/VARIOUS SOURCES/0355**
**11.06.2024**

**ODISHA BJP MEETING**

Odisha BJP Legislature Party will meet in Bhubaneswar today to elect its leader. Union Ministers Rajnath Singh and Bhupender Yadav have been appointed central observers to oversee the process. A new BJP-led

government will assume office in Odisha tomorrow. BJP has secured absolute majority by winning 78 seats in the 147-member state assembly in recently held elections.

**Various Sources/0445**

**SHUKLA MP-II 11.06.2024**

**BRICS-NEW MEMBERS**

India has wholeheartedly welcomed Egypt, Iran, UAE, Saudi Arabia and Ethiopia joining the BRICS as their representatives attended for the first time a key meeting of the grouping hosted by Russia. The BRICS Foreign Ministers meeting in Nizhny Novgorod yesterday was the first ministerial meeting following BRICS expansion in 2023 when Egypt, Ethiopia, Iran, Saudi Arabia, and the UAE joined the grouping as full-fledged BRICS members. Secretary (Economic Relations) in the Ministry of External Affairs (MEA) Dammu Ravi led the Indian delegation at the BRICS Foreign Ministers' Meeting. Usually, the External Affairs Minister attends such meetings. Since Dr S Jaishankar was reappointed as External Affairs Minister only yesterday after Prime Minister Narendra Modi's swearing-in ceremony on Sunday, he could not make it to Russia to attend the meeting. The MEA spokesperson Randhir Jaiswal termed the meeting significant and welcomed the new BRICS members.

**OMVESH/NET/0540**